సీఎంతో కలిసి అమెరికాకు పరిగి ఎమ్మెల్యే

పరిగి, ఆగస్టు 4: రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన అమెరికా పర్యటనకు సీఎంతోపాటు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి వెళ్లారు. శనివారం తెల్లవారుజామున శంషాబాద్ విమానాశ్రయం నుంచి సీఎంతోపాటు ఆయన అమెరికాకు వెళ్లారు. న్యూయార్క్ చేరుకున్న వారికి ఘన స్వాగతం లభించగా, న్యూయార్క్ నగరంలోని ప్రముఖ స్క్వేర్ టైమ్స్ బిల్‌బోర్డుపై అభిమానులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని ప్రదర్శించి స్వాగతం పలికారు.

ఆశాజనకంగా వానకాలం పంటలు

- 14,930 ఎకరాల్లో పంటల సాగు
- బోర్ల కింద 6243 ఎకరాల్లోవరి నాట్లు
- పెసర దిగుబడులపై రైతుల ఆశలు

రేగడిమైలారంలో కళకళలాడుతున్న పత్తిపంట

తుంకిమెట్లలో పెసర పంట

బొంరాస్‌పేట, ఆగస్టు 4 : ఈ ఏడాది వానకాలంలో రైతులు సాగు చేసిన పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. మెట్ట భూముల్లో వర్షాధారంగా కంది, పెసర, పత్తి, మొక్కజొన్న, మినుములు, రాగులు, నువ్వులు, బెబ్బెర్లు వంటి పంటలను రైతులు సాగు చేస్తుంటారు. బొంరాస్‌పేట మండలంలో జిల్లాలోనే అత్యధికంగా పెసరను పండిస్తారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పెసర, కంది పంట దిగుబడులు ఆశించిన స్థాయిలో రాలేదు. కందులు, పెసర్లకు గత ఏడాది మార్కెట్లో మంచి ధర పలకడంతో రైతులు ఈ సీజన్‌లో వచ్చే దిగుబడులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వానాకాలం పంటలకు ఈ ఏడాది వర్షాలు అనుకూలంగా కురవడంతో పంటలు కళకళలాడుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ సకాలంలో మందులు వాడి పంటలను కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా పెసర పంట చాలా ఆశాజనకంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో పదిహేను రోజుల్లో పెసర పంట రైతు చేతికి రానుంది. మండలంలో ఈ ఏడాది వానకాలంలో ప్రధాన పంటలను 14,930 ఎకరాలలో సాగు చేశారు. 6480 ఎకరాలలో కంది, 4095 ఎకరాలలో పెసర, 4090 ఎకరాలలో పత్తి, 265 ఎకరాలలో బెబ్బెర్లను సాగు చేశారు. వ్యవసాయ బోర్ల కింద 6243 ఎకరాలలో వరి నాట్లు వేశారు. భారీ వర్షాలు కురవక చెరువులు, కుంటల్లో నీరు రాకపోవడంతో వానాకాలంలో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గత రెండేళ్లలో 20 వేల ఎకరాలలో వరి పంటను సాగు చేయగా ఈ వానాకాలంలో కేవలం 7 వేల ఎకరాలు కూడా మించలేదు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలి

కొడంగల్/బొంరాస్‌పేట ఆగస్టు4: కొడంగల్ పట్టణంలోని కేఎస్వీ ఫంక్షన్ హాల్లో మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించే అర్చకుల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లాలోని అర్చకులు తరలి రావాలని దూపదీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు జయతీర్థచారి ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ముఖ్య అతిథులుగా హాజరువుతున్నారని అయన తెలిపారు. వాసుదేవ శర్మ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా కొడంగల్ వస్తున్నా రని అర్చకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జయతీర్థ చారి కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెథ్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

VIVEKANANDA COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Recognized by Govt. of T.S . Affiliated to Palamuru University.)
Chattanpally, Shadnagar, Ranga Reddy Dist. T.S. -509 216. Ph.No.9441075189
WANTED FACULTY
Applications are invited for the following posts on or before 11-08-2024 to the above address.
Lecturers in Subjects: EDUCATION, BIOLOGICAL SCIENCE, PHYSICAL SCIENCE, PERFORMING ARTS & PHYSICAL DIRECTOR.
Eligibility : 1) PG-M.A / M.Sc / M.P.Ed / Master of Performing Arts with 55% of Marks.
2) M.Ed with 55% Marks.
3) UGC-NET in Education / SET in Education.
NOTE:- (1) Salary is as per NCTE/PU norms.
(2) Selections will be made through P.U Selection Committee.
(3) Send a Bio-Data with a set of Xerox copies of educational certificates along with passport size photographs, Aadhar card & PAN card.
e-mail : vkns.education@gmail.com
Mobile No:9866958815
N.SREEVARDHAN REDDY
SECRETARY & CORRESPONDENT

ప్రయాణికులకు అన్నదానం..



బస్టాండ్‌లో ప్రయాణికులకు అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కొడంగల్, ఆగస్టు 4: ఆషాఢమాస ముగింపును పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూరి శేఖర్, ఎల్లయ్య, మురళి, విశ్వనాథం, శ్రీ సత్యసాయి సేవా సంఘం సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



బొంరాస్‌పేట, ఆగస్టు 4 : దుద్యాల మండలంలోని ఈర్లపల్లి, సంట్రకుంటతండాలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా పని చేసి బదిలీపై వెళ్లిన ప్రభాకర్, నరేందర్‌లను ఆదివారం సంట్రకుంటతండాలో మాజీ సర్పంచ్ లక్షీబాయి, మాజీ ఉప సర్పంచ్ రెడ్యానాయక్, మాజీ వార్డు సభ్యులు సురేష్, చిన్నీబాయి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజప్ప, బీఆర్ఎస్ నాయకుడు రాజు నాయక్ ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలకు వారు అందించిన సేవలను కొనియాడారు.

350 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ధారూరు, ఆగస్టు 4: మండల పరిధిలోని కొండాపూర్‌కలాన్‌లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అపోలో ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 350 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు మాజీ సర్పంచ్ పరమేశ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, నాయకులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీశైలం, యాదయ్య, లాలయ్య, డాక్టర్లు అలేఖ్య, కేశవ్‌హైమావతి, రిత్విక్ శ్రీనివాస్ రెడి పాల్గొన్నారు.

వైద్యానికి ఆర్థిక సాయం



ధారూరు, ఆగస్టు 4: మండల పరిధి లోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన కుర్వ వెంకటయ్యకు ప్రమాదవశాత్తు కాలు విరగడంతో చికిత్స నిమిత్తం వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు రూ. పది వేలు ఆర్థిక సాయం అందించారు.

వరద బాధితులకు అండగా ఉందాం

బొంరాస్పేట, ఆగస్టు 4: కేరళలోని వయనాడ్ వరద బాధితులకు అండగా ఉందామని సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు. వరద భాదితులకు ఆదుకునేందుకు ఆదివారం దుద్యాలలో సీపీఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయనాడ్లో ఆకస్మికంగా వచ్చిన వరదలు, కొండచరియలు విరిగిపడి సుమారు 400 మంది చనిపోయారని, మృతుల కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సేకరించిన విరాళాలు కేరళ ప్రభుత్వానికి పంపుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, వెంకటయ్య, మల్లయ్య, మొగులప్ప, శివ పాల్గొన్నారు

ఘనంగా స్నేహితుల దినోత్సవం

చౌడాపూర్ మండలం బజ్జనాయక్‌తండాలో ..

పెద్దేముల్ : మారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో..

కులకచర్ల, ఆగస్టు 4 : కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు.చౌడాపూర్ మండల పరిధిలోని బజ్జ నాయక్‌తండాలో సుదూరం ప్రాంతాల్లో ఉన్న స్నేహి తులు ఒక దగ్గరకు చేరి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

పెద్దేముల్: స్నేహబంధం కంటే గొప్ప బంధం ప్రపంచంలో ఏది లేదని మారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్‌వో రాజేశ్వరీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్నేహితుల దినోత్సవ వేడుకలను నిర్వహిం చారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్

కొడంగల్, ఆగస్టు 4: రక్తదానం ప్రాణదానంతో సమానమని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ యువసేన ఫ్రెండ్స్ సభ్యులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో రక్త కొరత అధికంగా ఉందని, అత్యవసర పరిస్థితుల్లో బాధితులు రక్తం అందక బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. యువసేన ఫ్రెండ్స్ మాదిరిగా రక్తదానం చేసేందుకు యువకులు ముందుకు వస్తే కొంత మందిని ఆదుకునే అవకాశం ఉందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యువసేన ఫ్రెండ్స్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ స్నేహితులు కలిసి ఉండటమే కాదు సేవా కార్యక్రమంలో కూడా ముందున్నమని చాటుకోవడం వారి గొప్పదనంగా పేర్కొన్నారు. మొత్తంగా 49 మంది యువకులు రక్తదానం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాకేత్, కంటివైద్య నిపుణుడు హరినాథ్‌నెహ్రూ, బస్సప్పతో పాటు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు..

బంట్వారం (కోట్‌పల్లి), ఆగస్టు 4: మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఆదివారం బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ దేవతలను తోరణాలతో అలంకరించి ముస్తాబు చేశారు. గ్రామ ఆడపడుచులు సాయంతం బోనాలను తీసుకొని గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. గ్రామాన్ని సల్లంగా సూడాలని, ప్రజలందరినీ ఆరోగ్యంగా ఉంచాలని, ఆర్థికంగా అభివృద్ధి చేయాలని మొక్కున్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

తాండూరు రూరల్, ఆగస్టు 4, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు చెంగేశ్‌పూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. తాండూరు మండలం చెంగేష్‌పూర్ పాఠశాలలో 14 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన ప్రభాకరచారి, లావణ్య టీచర్లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి విశ్వనాథంని కూడా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో బదిలీ అనేది సహజమని పేర్కొన్నారు. పని చేసిన చోట గౌరవం దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజు గౌడ్, కోనాపూర్ వెంక టేశ్ రమేశ్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కులకచర్ల, ఆగస్టు 4 : మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామానికి చెందిన వెంకటయ్య కుమారుడు నర్సింహులు(28) గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలకు గ్రామ దళిత యువశక్తి యువజన సంఘం రూ.10500లను డీసీసీ ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి రూ.5వేలు, అంబేద్కర్ చేయూత పౌండేషన్ సభ్యులు చుక్కయ్య, వెంకటయ్య, వెంకట్‌లు వారి కుటుంబాన్ని పరామర్శించి పౌండేషన్ తరపున రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొండయ్యగౌడ్, బాలయ్య, ల్యాగల రాములు, యువజన సంఘం నాయకులు లాలు, వెంకటేశ్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం పచ్చదనంలో అందరూ భాగస్వాములు కావాలి

పూడూరు, ఆగస్టు 4 : నేటి నుంచి ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో పాండు పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు. నేటి నుంచి 9వ తేదీ వరకు రోజు వారీ కార్యక్రమాలు కార్యదర్శులు ముందుండి నిర్వహించాలని పేర్కొన్నారు.

బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

వికారాబాద్, ఆగస్టు 4: ఆదివారం అమావాస్య సందర్భంగా వికారాబాద్ పట్టణ సమీపంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర దేవా లయం లో పలువురు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం శ్రావణమాసం ప్రారంభం కావడంతో బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద వీరశైవ సమాజం ఆధ్వర్యములో శ్రావ ణ మాసం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

ఘనంగా చౌడేశ్వరీ అమ్మవారి పుట్టినరోజు వేడుక

కొడంగల్, ఆగస్టు 4: పట్టణంలోని జులైవాడలో వెలసిన చౌడేశ్వరీ అమ్మవారి పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని ఆదివారం తొగుటవీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంతో పాటు అమావాస్య రోజు న అమ్మవారి పుట్టినరోజు వేడుక కలిసి రావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయ ప్రాంగణం లో కిక్కిరిసి పోయారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణం నుంచి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవా లయం వరకు అమ్మవారి పల్లకీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకి సేవ ఊరేగింపులో తొగుట వీరక్షత్రీయులు ఖాడ్గాలను వేస్తూ అమ్మవారికి కొలుచు కున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి మహిళలు సామూ హిక కుంకుమార్చన చేశారు.

రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి మృతి

మర్పల్లి, ఆగస్టు 4 : ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇబ్రహీం తన స్వంత పనుల నిమిత్తం బైక్ పై బుదేరా వెళ్లి వస్తున్నాడు. పట్లూర్ గ్రామానికి చెందిన శివకుమార్ బైక్‌పై బుదేరా వైపు వెళ్తున్నా డు. ఈ క్రమంలో పట్లూర్ గ్రామ శివారు మూల మలుపు సమీపంలో ఎదురెదుగా రెండు బైకులు ఢీ కొనగా ఇద్దరికి తీవ్ర గా యాలయ్యాయి. స్థానికులు 108 లో మర్పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే ఇబ్రహీం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివకుమార్ కాలు విరిగి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962